# 2 దినవృత్తాంతములు 19వ అధ్యాయము

1 యూదారాజైన యెహోషాపాతు ఏ యపాయమును చెందకుండ యెరూషలేమునందుండు తన నగరునకు
తిరిగిరాగా2 దీర్ఘదర్శి హనానీ కుమారుడునగు యెహూ అతనిని ఎదుర్కొనబోయి, రాజైన యెహోషాపాతునకు
ఈలాగు ప్రకటన చేసెను – నీవు భక్తిహీనులకు సహాయము చేసి యెహోవా శత్రువులకు స్నేహితుడవైతివి గదా?
అందువలన యెహోవా సన్నిధినునండి కోపము నీ మీదికి వచ్చును. 3 అయితే దేశములోనుండి నీవు
దేవతాస్తంభములను తీసివేసి దేవునియొద్ద విచారణచేయుటకు నీవు మనస్సు నిలుపుకొని యున్నావు, నీయందు
మంచిక్రియలు కనబడుచున్నవి. 4 యెహోషాపాతు యెరూషలేములో నివాసము చేయుచు బెయేర్షెబానుండి
ఎఫ్రాయిము మన్యమువరకు జనులమధ్యను సంచరించుచు, వారి పితరుల దేవుడైన యెహోవా వైపునకు వారిని
మళ్లించెను. 5 మరియు అతడు ఆయా పట్టణములలో, అనగా దేశమందు యూదా వారున్న బురుజులుగల
పట్టణములన్నిటిలో న్యాయాధిపతులను నిర్ణయించి వారికీలాగున ఆజ్ఞాపించెను. 6 – మీరు యెహోవా
నియమమునుబట్టియేగాని మనుష్యుల నియమమునుబట్టి తీర్పు తీర్చవలసివారు కారు; ఆయన మీతో కూడనుండును
గనుక మీరు తీర్చు తీర్పు బహు జాగ్రత్తగా చేయుడి. 7 యెహోవా భయము మీ మీద ఉండునుగాక;
హెచ్చరికగానుండి తీర్పు తీర్చుడి; మన దేవుడైన యెహోవాయందు దౌష్ట్యములేదు, ఆయన పక్షపాతికాడు, లంచము
పుచ్చుకొనువాడు కాడు. 8 మరియు తాను యెరూషలేమునకు వచ్చినప్పుడు యెహోవా నిర్ణయించిన న్యాయమును
జరిగించుటకును, సందేహాంశములను పరిష్కరించుటకును, యెహోషాపాతు లేవీయులలోను యాజకులలోను
ఇశ్రాయేలీయుల పితరుల యిండ్ల పెద్దలలోను కొందరిని నియమించి 9 వారికీలాగున ఆజ్ఞాపించెను –
యెహోవాయందు భయభక్తులు కలిగినవారై, నమ్మకముతోను యథార్థమనస్సుతోనుమీరు ప్రవర్తింపవలెను. 10
నరహత్యను గూర్చియు, ధర్మశాస్త్రమును గూర్చియు, ధర్మమును గూర్చియు, కట్టడలను గూర్చియు, న్యాయవిధులను
గూర్చియు, ఆయా పట్టణములలో నివసించు మీ సహోదరులు తెచ్చు ఏ సంగతినేగాని మీరు విమర్శించునప్పుడు,
మీ మీదికిని మీ సహోదరులమీదికిని కోపము రాకుండునట్లు వారు యెహోవా దృష్టికి ఏ అపరాధమును
చేయకుండ వారిని హెచ్చరిక చేయవలెను; మీరాలాగు చేసిన యెడల అపరాధులు కాకయుందురు. 11 మరియు
ప్రధాన యాజకుడైన అమర్యా యెహోవాకు చెందు సకల విషయములను కనిపెట్టుటకు మీ మీద ఉన్నాడు,
యూదా సంతతివారికి అధిపతియు ఇష్మాయేలు కుమారుడునగు జెబద్యా రాజు సంగతుల విషయములో పైవాడుగా
ఉన్నాడు, లేవీయులు మీకు పరిచారకులుగా ఉన్నారు. ధైర్యము వహించుడి, మేలు చేయుటకై యెహోవా మీతోకూడ
ఉండును.

# 2 Chronicles 19

1 And Jehoshaphat the king of Judah returned to his house in peace to Jerusalem.

2 And Jehu the son of Hanani the seer went out to meet him, and said to king Jehoshaphat, Shouldest thou help the ungodly, and love them that hate the LORD? therefore is wrath upon thee from before the LORD.

3Nevertheless there are good things found in thee, in that thou hast taken away the groves out of the
land, and hast prepared thine heart to seek God.

4And Jehoshaphat dwelt at Jerusalem: and he went out again through the people from Beersheba to
mount Ephraim, and brought them back unto the LORD God of their fathers.

5And he set judges in the land throughout all the fenced cities of Judah, city by city,

6And said to the judges, Take heed what ye do: for ye judge not for man, but for the LORD, who is
with you in the judgment.

7Wherefore now let the fear of the LORD be upon you; take heed and do it: for there is no iniquity
with the LORD our God, nor respect of persons, nor taking of gifts.

8Moreover in Jerusalem did Jehoshaphat set of the Levites, and of the priests, and of the chief of the
fathers of Israel, for the judgment of the LORD, and for controversies, when they returned to
Jerusalem.

9And he charged them, saying, Thus shall ye do in the fear of the LORD, faithfully, and with a perfect
heart.

10And what cause soever shall come to you of your brethren that dwell in your cities, between blood
and blood, between law and commandment, statutes and judgments, ye shall even warn them that
they trespass not against the LORD, and so wrath come upon you, and upon your brethren: this do,
and ye shall not trespass.

11And, behold, Amariah the chief priest is over you in all matters of the LORD; and Zebadiah the son
of Ishmael, the ruler of the house of Judah, for all the king’s matters: also the Levites shall be officers
before you. Deal courageously, and the LORD shall be with the good.